విశాలాంధ్ర

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా

శుక్రవారం 16, ఆగష్టు-2024 4 పేజీలు

వాణిశ్రీ జిల్లా పరిషత్ హైస్కూల్లో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : సౌత్ మోపూర్ గ్రామం లోని వాణిశ్రీ జిల్లాపరిషత్హైస్కూల్లో 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగాజరిగాయి. కెనరా బ్యాంక్ సౌత్ మోపూర్శాఖ పాఠశాలలో ఎస్సీఎస్టీ బాలికలకు డాక్టర్ అంబేద్కర్ విద్యాజ్యోతి స్కాలర్షిప్ పంపిణీ చేసారు. 5 నుండి 7వ తరగతి విద్యార్థులకు 3000, 8నుండి 10వ తరగతి విద్యార్థులకు 5000మొత్తం పంపిణీ చేయబడ్డాయి. ఈకార్యక్రమంలో సిపిఐ సీనియర్ నాయకులు పముజుల దశరథరామయ్య సర్పంచ్ తిరువీధుల పోలయ్య ఉప సర్పంచ్ చల్లా నర్సయ్య తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ పముజుల ప్రదీప్ రాపూరుచంద్రశేఖర్ మేనేజర్ శివకుమార్, అసిస్టెంట్ మేనేజర్ సిద్ధు బిజెపిమండలకన్వీనర్ పముజుల సురేష్,హై స్కూల్ విద్యా కమిటీ చైర్మన్ వైస్ చైర్మన్లు పముజుల గోపాలయ్య, బట్ట శ్రావణి హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలు, ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

అవినీతి రహిత సమాజమే ప్రభుత్వ లక్ష్యం

స్వాతంత్ర్య దినోత్సవ సభలో మంత్రి నారాయణ

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : ఆధునిక సాంకేతికత అండగా గ్రామాలు, పట్టణాలు సర్వతోముఖాభివృద్ధికి కృషి చేస్తున్నామని, తద్వారాఅవినీతి రహితసమాజాన్ని నెలకొల్పేందుకు ప్రభుత్వం అకుంఠిత దీక్షతో పని చేస్తుందని రాష్ట్రపురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ పేర్కొన్నారు. నెల్లూరు పోలీసు కవాతు మైదానంలో 78వ స్వాతంత్ర్య దినోత్సవం అంగరంగ వైభవంగా గురువారం వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా మంత్రి నారాయణ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. జిల్లా కలెక్టర్ ఒ. ఆనంద్, జిల్లా ఎస్పీ కృష్ణకాంత్ వెంట రాగా పోలీసు గౌరవ వందనం స్వీకరించారు. ఈసందర్బంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ పియంకిసాన్ పథకంక్రింద అర్హులైన ఒక లక్ష 65940మంది రైతు కుటుంబాలకు 2 వేల రూపాయలు చొప్పున 17వ విడతగా 3 కోట్ల 31 లక్షల రూపాయలు రైతుల ఖాతాల్లో జమ చేసామన్నారు. 2024ఖరీఫ్కాలంకు 50శతం రాయితీపై 5,828 క్వింటాళ్ల పచ్చిరొట్ట విత్తనాలను 17 వేల 731 మంది రైతులకు పంపిణీ చేశామన్నారు. సోమశిలరిజర్వాయరు క్రింద 2023-24 ఖరీఫ్ పంటకుగాను 28.431 టియంసిలనీటితో3,41,967 ఎకరాల ఆయకట్టు సాగుచేయ బడిందని,నెల్లూరు నగరంలో83,70 కోట్ల రూపాయల వ్యయంతో సర్వేపల్లి కాలువ రిటైనింగ్వాల్స్ నిర్మాణ పనులు 40శాతం పూర్తి చేసామన్నారు, జాఫర్ సాహెబ్ కాలువ గోడల నిర్మాణ పనులు75 కోట్ల 3 లక్షల రూపాయల వ్యయంతో పురోగతిలో ఉన్నాయన్నారు. ఆనం సంజీవరెడ్డి హైలెవల్ కెనాల్ ఫేజ్ 2కింద జిల్లాలోని వెనుకబడిన మండలాల్లో 632 కోట్ల వ్యయంతో అదనపు ఆయకట్టును సాగులోకి తెచ్చుటకు కృషిచేయడం జరుగుతుందన్నారు.జిల్లాలోపారిశ్రామికీకరణలో భాగంగా గుడ్లూరు మండలంలో 850 ఎకరముల విస్తీర్ణంలో 3,700 కోట్ల రూపాయల వ్యయంతో రామాయపట్నం పోర్ట్ నిర్మాణం వేగవంతంగా జరుగుతుందన్నారు.ఈ పోర్ట్ వలన సుమారుగా 5 వేల మందికి ప్రత్యక్షంగాను, 15 వేల మందికి పరోక్షంగాను ఉద్యోగావకాశాలు లభిస్తాయన్నారు. అదేవిధంగా పోర్ట్ ఆధారిత, ఇతర పరిశ్రమల కూడలి స్థాపనకు 4,150 ఎకరాల విస్తీర్ణంలో 50 వేల కోట్ల రూపాయల పెట్టుబడితో పరిశ్రమలు స్థాపించి 50 వేల మంది నిరుద్యోగ యువతకు ఉద్యోగావకాశాలు కల్పించుటకు ఏర్పాట్లు చురుకుగా చేస్తున్నామన్నారు. జిల్లాలో ఎన్టిఆర్ భరోసా పెన్షన్ పథకం క్రింద 3 లక్షల 13 వేల 784 మంది పెన్షన్ దారులకు నెలకు 132 కోట్ల 05 లక్షలరూపాయల పెన్షన్ నగదును ప్రతి నెల 1వ తేదీనే ప్రభుత్వ సిబ్బంది ద్వారా వారి ఇంటి వద్దనే అందచేస్తున్నామన్నారు. ఏపి టిడ్కో పథకం క్రింద జిల్లాలోని 5,712 మంది గృహ లబ్దిదారులకు గృహాలను కేటాయించే క్రమంలో ఇప్పటివరకు 3,345 మంది గృహ లబ్దిదారులకు 101 కోట్ల 14 లక్షల రూపాయల గృహ రుణాలు మంజూరు చేయడం జరిగినదన్నారు. ఆంధ్రప్రదేశ్ గ్రామీణ రహదారుల పథకం క్రింద196 రోడ్లను నిర్మించుటకు 316.10 కోట్లరూపాయలు మంజూరు కాగా,158 రోడ్లు పూర్తి అయ్యాయని మిగిలిన పనులుపురోగతిలోఉన్నాయన్నారు.మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా 3 లక్షల 33వేల కుటుంబాలకు జాబ్ కార్డులు ఇవ్వడం జరిగినదని, ఈ సంవత్సరంలో కోటి 19 లక్షల పని దినములు కల్పించుట లక్ష్య%శీ% కాగా, ఇప్పటి వరకు 40 లక్షల 10 వేల పని దినములు కల్పించి 146 కోట్ల రూపాయలు ఖర్చు చేయడం జరిగినదన్నారు.

ఆకట్టుకున్న శకటాల ప్రదర్శన:పోలీసు కవాతు మైదానంలో ప్రదర్శించిన ప్రభుత్వ శాఖల శకటాలుఆహుతులను ఆకట్టుకున్నాయి. జిల్లాగ్రామీణాభివృద్ధిశాఖ, డ్వామా,ఐసిడిఎస్, వైద్యారోగ్యశాఖ,అటవీశాఖ, వ్యవ సాయం అను బంధశాఖలు విద్యాశాఖ,సమగ్రశిక్ష, సమీకృతగిరిజనాభివృద్ధి సంస్థశాఖలు చేపడుతున్న అభివృద్ధి,సంక్షేమ పథకాలనుక్లుప్తంగా వివరించేలా రూపొందించిన శకటాలు అందరినీ ఆకట్టుకున్నాయి. అందరినీ ఆకట్టుకున్న జిల్లా గ్రామీణాభివృద్ధిశాఖ శకటానికి ప్రథమబహుమతి, అటవీశాఖకు ద్వితీయబహుమతి, ఐసిడిఎస్ శకటానికి తృతీయ బహుమతులులభించాయి. ఆయాశాఖలఅధికారులకు మంత్రినారాయణ, కలెక్టర్ ఆనంద్ జ్ఞాపికలనుఅందజేశారు.

దేశభక్తిఉప్పొంగేలా చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు: పోలీసు కవాతు మైదానంలో విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలుదేశభక్తి ఉప్పొంగేలా సాగాయి.దర్గామిట్ట

2

టిడిపి కార్యాలయంగా మారిన కమ్యూనిటీ హాలు..!?

విశాలాంధ్ర -నెల్లూరు : ప్రభుత్వ కార్యాల యమైన కమ్యూనిటీ హాలును తెలుగుదేశం పార్టీ కార్యాలయంగా మార్చేశారని కేశవరం సర్పంచ్ రావి ప్రసాద్ నాయుడు జలదంకి ఎంపీడీవోకు ఫిర్యాదు చేశారు. గురువారం తిమ్మసముద్రం గ్రామంలో ఉన్న కమ్యూనిటీ భవనానికి వేసిన తాళాలను పగలగొట్టి టీడీపీ నేతలు పసుపు కుర్చీలు వేసి పార్టీ కార్యాలయంగా మార్చుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే చర్యలు తీసుకోవాలని ఎంపీడీవోను సర్పంచు కోరారు. ఈ విషయంగా జిల్లా పంచాయతీ అధికారికి, జిల్లా కలెక్టర్‌కు వాట్సప్‌ల ద్వారా సమాచారం తెలిపామన్నారు. ఈ విషయాన్ని పంచాయతీ సెక్రటరీ ఎంపీడీవో దృష్టికి తీసుకెళ్లారు.

ఆగస్టు 15న ప్రోటోకాల్ పాటించని యుపి పాఠశాల ఉపాధ్యాయులు...

ఆగస్టు 15 స్వతంత్ర దినోత్సవం సందర్భంగా గురువారం తిమ్మసముద్రం పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రోటోకాల్ పాటించలేదని సర్పంచ్ రావి ప్రసాద్ నాయుడు ఆరోపించారు. జెండా వందనం కార్యక్రమానికి తనను ఆహ్వానించి, తాను పాఠశాల వద్దకు వస్తున్నానని సమాచారం తెలిసి కార్యక్రమాన్ని ముందుగా పూర్తి చేశారని అన్నారు. కావాలనే ఉపాధ్యాయులు సర్పంచిగా వున్న తనను అవమానించారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

దేశభద్రత కాంగ్రెస్‌తోనే సాధ్యం - చేవూరి దేవకుమార్ రెడ్డి

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : 78వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఇందిరా భవన్లో నెల్లూరు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడుచేవూరిదేవకుమార్ రెడ్డిజాతీయ జెండానుఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన కార్యకర్తల నుద్దేశించి మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనని, అనేకమంది మహానుభావుల త్యాగం, స్వాతంత్ర సమరయోధుల నిరంతర పోరాటం వలన స్వాతంత్రం సిద్ధించిందన్నారు. దేశాభివృద్ధికి ప్రణాళికలు రచించి, వ్యవసాయ పారిశ్రామిక సాంకేతిక రంగాల్లో దేశం పురోభివృద్ధి చెందడానికి కాంగ్రెస్ పార్టీ అహర్నిశలు కృషి చేసిందనిఆపార్టీలోకొనసాగడం గర్వకారణం ఉందన్నారు.అలాంటి కాంగ్రెస్ పార్టీ నేడు రాహుల్ గాంధీ ప్రధాన ప్రతిపక్ష నేతగా, దేశానికి భవిష్యత్ దిక్సూచి గా, అన్ని వర్గాలను అభివృద్ధి పథంలో తీసుకెళ్లెందుకు కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందని బిజెపి ప్రభుత్వం విభజన రాజకీయాలు చేస్తుందని, మాయమాటలతో మోదీ ప్రజలను మోసం చేస్తున్నాడని, హింస విభజన వాదం పేరుతో పేద ప్రజల బతు కులు అయోమయ పరిస్థితి లోకి పెట్టారని చేవూరు ఎద్దేవా చేశారు.ఈ కార్య క్రమంలో రాష్ట్ర ఉపాధ్య క్షులు ఉడతా వెంకట్రావు యాదవ్, ఐఎన్టియుసి రాష్ట్ర అధ్యక్షుడు మధు,రాష్ట్ర అధికార ప్రతినిధి సురేష్, సిటీ ఇంచార్జ్ ఫయాజ్, మీడియా ఇంచార్జ్ కే సంజయ్ కుమార్, జిల్లా నాయకులు మోహన్, గణేష్, మల్లికార్జున రెడ్డి,సేవాదళ్ సుజాత,ఎస్సీ సెల్ మోహన్, ఎస్టీసెల్ శ్రీరాములు, రాజేష్, బాల సుధాకర్, అల్లా వుద్దీన్, డాక్టర్ ప్రసాద్,హుస్సేన్,కందుకూరు నరేష్ రామ్మోహన్, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

178 మీటర్లు జాతీయ జెండా గ్రామ పురవీధుల్లో ప్రదర్శన

విశాలాంధ్ర -అనంతసాగరం : 78వ స్వాతంత్ర్య వేడుకల్లో భాగంగా అనంతసాగరం ఉప్పలపాడు గ్రామంలో గురువారం గ్రామ పురవీధుల్లో 178 మీటర్ల జాతీయ జెండా ప్రదర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులు వేషధారణతో ప్రముఖ కాంట్రాక్టర్ ఊరిబిండి ప్రభాకర్ రెడ్డి సతీమణి గ్రామ సర్పంచ్ ప్రశాంతి రెడ్డి కు ఘన స్వాగతం పలికారు. గ్రామ సర్పంచ్ ప్రశాంతి రెడ్డి జాతీయ జెండాను ఎగరవేశారు. అనంతరం విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేసి బహుమతులు అందజేశారు. అనంతరం ప్రధానోపాధ్యాయ, ఉపాధ్యాయ బృందం సర్పంచ్ ప్రశాంతి రెడ్డిని ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు బొద్దుకూరు వెంకటేశ్వర రెడ్డి, మహేష్ రెడ్డి, సుబ్బారెడ్డి, శ్రీనివాసులు రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

అవినీతి రహిత సమాజమే ప్రభుత్వ లక్ష్యం

మొదటి పేజీ తరువాయి)

జిల్లాపరిషత్ హైస్కూల్,గొలగమూడిలోని గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాల, సంతపేటలోని నారాయణ ఇంగ్లీషుమీడియం హైస్కూలు, చంద్రశేఖరపురం ఏకలవ్య మోడల్ గురుకుల పాఠశాల, బుజబుజనెల్లూరు శేషు ఇంగ్లీషుమీడియం హైస్కూలు విద్యార్థులు ప్రదర్శించిన దేశభక్తి గీతాల నృత్యప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి.

స్టాళ్లను సందర్శించిన మంత్రి : స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా పోలీసు కవాతు మైదానంలో వివిధ ప్రభుత్వశాఖలు ఏర్పాటుచేసిన స్టాళ్లను మంత్రి నారాయణ, కలెక్టర్ ఆనంద్, జేసీ కార్తీక్, మున్సిపల్ కమిషనర్ సూర్యతేజ, జిల్లాస్థాయి అధికారులు పరిశీలించారు. జిల్లా పంచాయతీశాఖ, ఐసిడిఎస్, వ్యవసాయం, ఉద్యానవనశాఖ, మెప్మా, పాఠశాల విద్య, సమగ్రశిక్ష, వైద్యారోగ్యశాఖ, విభిన్న ప్రతిభావంతులశాఖ, రాష్ట్ర విపత్తు స్పందన, అగ్నిమాపకశాఖ, జిల్లా పరిశ్రమల శాఖలు తమ శాఖల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల స్టాళ్లు అందరిని ఆకట్టుకున్నాయి.

పొదుపు మహిళలకు చెక్కు పంపిణీ :
మెప్మా ఆధ్వర్యంలో 686 పొదుపు సంఘాలకు రూ.82.8 కోట్ల బ్యాంకు లింకేజీ రుణాల చెక్కును మెప్మా ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన స్టాల్‌లో మంత్రి నారాయణ, కలెక్టర్ ఆనంద్ అందజేశారు. అలాగే విభిన్న ప్రతిభావంతులు, వయోవృద్ధుల సంక్షేమశాఖ ఆధ్వర్యంలో సుమారు రూ.5లక్షల విలువైనల్యాప్‌ట్యాప్‌లు, చెవిటి మిషన్లు, కాలిబర్స్, సెల్‌ఫోను, డిజిప్లేయర్స్‌ను లబ్ధిదారులకు అందించారు.

విశిష్ట సేవలందించిన వారికి ప్రశంసాపత్రాలు పంపిణీ:
స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా వివిధ ప్రభుత్వ శాఖల్లో ఉత్తమ సేవలందించిన అధికారులు, సిబ్బందికి, వివిధ రంగాల్లో ప్రతిభచూపిన కళాకారులు,స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులకుమంత్రినారాయణ జిల్లా కలెక్టర్ఆనంద్ ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ వేడుకలకు జెడ్పి చైర్ పర్సన్ అనం అరుణమ్మ, నెల్లూరు నగరపాలక సంస్థ మేయర్ స్రవంతి, పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, శాసన సభ్యులు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, సోమిరెడ్డి చంద్ర మోహన్ రెడ్డి, జాయింట్ కలెక్టర్ కార్తీక్, నెల్లూరు నగర పాలక సంస్థ కమిషనర్ సూర్య తేజ, కందుకూరు సబ్ కలెక్టర్ విద్యాధరి ముఖ్యఅతిధులుగాహాజరయ్యారు.

పాఠశాలలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర-రాపూరు:రాపూరు మం డలం లోని పాఠశాలలో 78వ స్వా తంత్ర్య దినోత్సవ వేడుకలను నూత నంగా ఎన్నికైన అయా పాఠశాలల విద్యాకమిటి చెర్మన్లు,అధికార పార్టీ నాయకులు త్రివర్ణ పతాకాన్ని ఆవి ష్కరించి జెండా వందనం చెసారు. బొజ్జన పల్లి గ్రామం లోని ఎంపీపీ పాఠశాలలో 78వ స్వాతంత్ర్య దినోత్సవ వెడుకలను ఘనంగా జరుపుకోన్నారు, ప్రధానోపాధ్యాయులుహజ రత్తయ్య విద్యా కమిటీ చెర్మన్ పసు పు లేటి నాగేంద్ర చే జాతీయ త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించి జెండా వం దనం చెసారు.అనంతరం ప్రధానో పాధ్యాయులు హజరత్తయ్య స్వా తంత్ర్య కోసం పోరాడిన మహాత్ము లు, మహనీయుల జీవిత చరిత్ర లను గుర్తు చెసుకోని నివాళులర్పం చారు.ఈ జెండా వందనం లో గ్రామ సర్పంచ్ వేటూరి నాగభూషణం, వి ద్యా కమిటి చెర్మన్ నాగేంద్ర,వైస్ చెర్మన్ లక్ష్మమ్మ,గ్రామ పెద్దలు కృష్ణా రెడ్డి,చంద్రారెడ్డి, సహొపాధ్యాయులు ఎం.వర ప్రసాద్ గుప్తా,అంగన్వాడి సిబ్బంది అంకమ్మ,అశ వర్కర్లు, పాల్గొన్నారు విద్యార్ధులకు స్వీట్లు పంచిపెట్టారు. సిద్ద వరం లోని ఎంపీ పీ ఎస్ మెయిన్ పాఠశాలలో పాఠ శాల యాజమాన్య కమిటీ చెర్ పర్స న్ ప్రసన్న జాతీయ త్రివర్ణ పతాకా న్ని ఆవిష్కరించి జెండా వందనం చెసారు.పాఠశాల ప్రధానోపాధ్యా యురాలు సయ్యద్ షకీలా,సహో ఉపాద్యాయులు గౌస్ మోహద్దీన్, పాఠశాల యాజమాన్య కమిటి వైస్ చైర్మన్ అనిత,గ్రామ సర్పంచ్ పెంచ లయ్య,మాజీ సర్పంచ్ కయ్యూరి మొరలీ మోహన్ రెడ్డి,మూరం రెడ్డి మధుసూదన్ రెడ్డి,మనోహర్ రెడ్డి, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు, పాల్గొన్నారు.

కందుకూరులో ఘనంగా స్వతంత్ర వేడుకలు

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ :నెల్లూరు జిల్లా కందుకూరు పట్టణం కోవూరు రోడ్ లోని గాయత్రి ఒలంపియాడ్ స్కూల్ లో 78 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ముందుగా పాఠశాల కరస్పాండెంట్ సి హెచ్ రామకృష్ణ జెండా ఆవిష్కరించారు.ఈ వేడుకల్లో కొంత మంది విద్యార్థులు దేశ నాయకుల వేషధారణలతో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.ఉపాధాయులు విద్యార్థులు ఉపన్యాసాలు, దేశభక్తి గీతాలు ఆలపించారు. కరస్పాండెంట్ రామకృష్ణ, బర్వజ్ ఇరువురు స్వాతంత్ర్య దినోత్సవ ప్రాధాన్యత గురించి చక్కని సందేశం ఇచ్చారు. ఈ సందర్భంగా నిర్వహించిన వివిధ పోటీల్లో గెలిచిన విద్యార్థులకు బహుమతి ప్రధానం చేశారు అనంతరం విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులకు మిఠాయిలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ నీలుకుమారి, ప్రథమ ఉపాధ్యాయుడు రేవంత్ కుమార్,పాఠశాల సిబ్బంది తదిరులు పాల్గొన్నారు.

సాగరంలో మువ్వన్నె జెండాలు రెపరెపలు

విశాలాంధ్ర-అనంతసాగరం: అనంతసాగరం మండలంలోని పలు ప్రభుత్వ కార్యాలయాల్లో గురువారం స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల పరిధిలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. ప్రభుత్వ కార్యాలయాలు , ప్రైవేట్ విద్యా సంస్థల్లో మువ్వన్నెలజెండాను ఎగురవేసి, దేశభక్తిని చాటుతూ మిఠాయిలు పంచుకుంటూ పండగ వాతావరణాన్ని తలపించాయి. స్థానిక మండల తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ వీర వసంతరావు, ఎంపీడీవో కార్యాలయం , విద్యా వనరుల కేంద్రంలలో మండల అధ్యక్షురాలు పెయ్యాల సంపూర్ణమ్మా, స్థానిక పోలీస్ స్టేషన్లో ఎస్సై సూర్యప్రకాశ్ రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ప్రైవేట్ విద్యాసంస్థ అయినా శాంతినికేతన్ స్కూల్ విద్యార్థినీ విద్యార్థులు ర్యాలీ నిర్వహించి, విద్యార్థులు ప్రదర్శించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని కొట్టుకున్నాయి. ఈ కార్యక్రమాలలో ఎంపీడీవో మధుసూదన్ రావు, ఎంఈఓ 2 కాటంరెడ్డి ప్రభాకర్ రెడ్డి,మండల అగ్రికల్చర్ అధికారి,గ్రంథాలయ బండాగారి నారాయణ రావు,మండల పరిషత్-

రెవెన్యూ - పోలీసు సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

వాసవి క్లబ్బుల ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలు

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : కందుకూరు పట్టణంలోని వాసవి క్లబ్ లెజెండ్స్ మరియు వనిత క్లబ్ ల ఆధ్వర్యంలో కందుకూరు పట్టణంలో కోవూరు రోడ్డు లోని స్వర్ణ స్వయంకృషి మానసిక దివ్యాంగుల స్కూల్ లో కందుకూరు వాసవి క్లబ్ లెజెండ్స్ ప్రెసిడెంట్ రవ్వా శ్రీనివాసులు గారు జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా స్కూల్ కరస్పాండెంట్ సుబ్బారెడ్డి మాట్లాడుతూ కందుకూరు వాసవిక్లబ్స్ సభ్యుల సహకారముతో మా స్కూల్ కు సహాయ సహకారాలు అందిస్తున్నారని, వారికి ధన్యవాదాలు తెలిపారు. మంచి కార్యక్రమాలు ఎప్పుడూ కొనసాగుతూనే ఉండాలని అన్నారు.మరియు పి.యస్.ఆర్.యూత్ ఫోర్స్ కందుకూరు వారి సహకారంతో స్వర్ణ స్వయంకృషి మానసిక వికలాంగుల ఆశ్రమంలో పిల్లలకు పలకల పంపిణీ మరియు మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ లెజెండ్స్ ప్రెసిడెంట్ సేవా హృదయ రవ్వా శ్రీనివాసులు,సెక్రటరీ ఇన్నమూరి శ్రీనివాసులు, ట్రెజరర్ చీదెళ్ళ క్రృష్ణ,వాసవి వనిత క్లబ్ ప్రెసిడెంట్ కొత్తూరి నటరాజకుమారి, సెక్రటరీ నారాయణ సుకన్య, ఆర్.సి.ఎ. గుర్రం మంజుల కుమారి, జెడ్. సి. కోట వెంకటేశ్వర్లు, గుర్రం అల్లూరయ్య, కోట నరసింహం, కొణిజేటి విజయ్ కుమార్ మరియు పి ఎస్ ఆర్ యూత్ ఫోర్స్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ముత్తుకూరు ఉన్నత పాఠశాలలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర-ముత్తుకూరు : ముత్తుకూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో గురువారం స్వాతంత్ర దినోత్సవ వేడుకలు పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ వై .ధరణిజ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడమైనది.. ఈ కార్యక్రమంలో పెద్దలు బూదూరు మస్తానయ్య , గ్రామ సర్పంచి లక్ష్మీ , ఎక్స ఆఫీషియో మెంబెర్,న్యాయవాది అబ్దుల్ షఫీవుల్లా, సుంకర శ్రీనివాస యాదవ్ తాంద్ర హరికృష్ణ , ద్వారకానంద రెడ్డి, వార్డు మెంబర్లు , ఎస్ఎంసి మెంబర్లు , గ్రామ పెద్దలు పాల్గొన్నారు.. పై కార్యక్రమంలో - 2024లో పదవ తరగతిపరీక్షల్లో అత్యున్నత మార్కులు పొందిన విద్యార్థినులకు పలువురు నగదు బహుమతులు బహుకరించారు..పాఠశాల పారిశుద్ధ్యఅయాలను దుశ్శాలువతో స్కూల్ కమిటీ చైర్మన్, గ్రామ సర్పంచ్ సత్కరించారు.ఆటపాటలలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు అతిధుల చేతుల మీదుగా బహుమతి ప్రధానం జరిగింది. కార్యక్రమంలో సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.. చివరలో విద్యార్థినీ విద్యార్థులకు మిఠాయిలు ఎస్ఎంసి చైర్మన్ బహుకరించారు..

ఉదయగిరి మండలంలో ఘనంగా జండా పండుగ



విశాలాంధ్ర-ఉదయగిరి : మండలంలో 78వ స్వతంత్ర దినోత్సవ సందర్బంగా గురువారం జెండా పండుగ ఘనంగా నిర్వహించారు. మండలం లోని అన్ని ప్రభుత్వ, ప్రయివేటు కార్యాలయాలతో పాటు ప్రభుత్వ ప్రయివేటు పాఠశాలల్లో కూడా జాతీయ జెండా ఎగుర వేసి జెండా వందనం చేశారు.ఈ సందర్బంగా నిర్వహించిన ఆటలపోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందచేశారు.ఉదయగిరి లోని షబ్బీర్ కాలనీ ఉర్దూ పాఠశాలలో పాఠశాల ఛేర్మెన్ విద్యార్థులకు బహుమతులు అందచేశారు. కొండాయ పాలెం పంచాయతీ వెంకటరావు పల్లి ప్రాథమిక ఉన్నత పాఠశాలలోని విద్యార్థులు జెండా పండుగ సందర్భంగా వివిధ రకాల వేషధారణ ధరించి కనులవిందు చేశారు. మండల అభివృద్ధి కార్యాలయంలో మండల అధ్యక్షులు మూలే పద్మజా వినయ్ రెడ్డి తాసిల్దార్ కార్యాలయం లో తాసిల్దార్ ఎం సుభద్ర మండల విద్యాధికారి కార్యాలయంలో మండల విద్యాధికారి తోట శ్రీనివాసులు పోలీస్ స్టేషన్లో ఎస్సై కర్నాటి ఇంద్రసేనారెడ్డి మండలంలోని ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయాల్లో జాతీయ జెండాను ఎగరవేసి కార్యాలయాల్లో జెండా పండుగను నిర్వహించి తమ దేశభక్తి చాటుకున్నారు.

కెనరా బ్యాంక్ మేనేజర్ చేతుల మీదుగా స్కాలర్ షిప్ పంపిణీ

విశాలాంధ్ర -మనుబోలు : ఆగస్ట్ 15 సందర్భాన్ని పురస్కరించుకొని, గూడూరు కెనరా బ్యాంక్ ద్వారా బాలికల ఉన్నత పాఠశాలలో ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులకు స్కాలర్ షిప్‌లు మంజూరు చేయబడింది. ఈ స్కాలర్‌షిప్‌లను అందించడం ద్వారా, ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులు వారి చదువును కొనసాగించడానికి సహాయ పడటం మా లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో కెనరా బ్యాంక్ మేనేజర్ వ్యక్తిగతంగా పాల్గొని స్కాలర్‌షిప్‌లను పంపిణీ చేశారు. విద్యార్థులకు ఈ సహాయం వారి భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకునే దిశగా ఒక గొప్ప అడుగు అవుతుందన్నారు. గూడూరు కనరా బ్యాంక్ తమ సామాజిక బాధ్యతను అనుభవించి, ఈ మంచి కార్యక్రమంలో భాగస్వామ్యం అయ్యింది. గూడూరు కెనరా బ్యాంక్ మేనేజర్ కే గోపి చేతులు మీదగా ఉచిత స్కాలర్షిప్లు అందజేశారు. ఈ సందర్భంగ, పాఠశాల సిబ్బంది, అధికారులు గూడూరు కనరా బ్యాంక్‌కు కృతజ్ఞతలు తెలిపారు.మా ఆశయం ఇది విద్యార్థులకు ప్రేరణగా ఉండి, వారు మరింత ముందుకు సాగాలని కోరుకుంటున్నామన్నారు.

సమరయోధుల ప్రాణా త్యాగల ఫలితమే స్వాతంత్ర్యం

విశాలాంధ్ర -కొండాపురం : 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను మండలంలోని అన్ని గ్రామాలలో ఘనంగా జరుపుకొన్నారు. మండల కేంద్రంలోని ఎంపీడీవో, తాహసిల్దార్, పోలీస్ స్టేషన్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ప్రభుత్వ జూనియర్ కళాశాల, మండల విద్యా వనరుల కేంద్రంలో సంబంధిత అధికారులు జాతీయ పతాకాన్ని ఎగురవేసి మిఠాయిలు పంచిపెట్టారు. మండల కేంద్రమైన కొండాపురం, కొమ్మి, సాయి పేట, తూర్పు ఎర్రబల్లి ,గొట్టి గుండాల, ఇస్కదామెర్ల, ఆదిమూర్తి పురం, రేణమాలలో ప్రభుత్వ ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలను మూడు రంగుల తోరణాలతో అందంగా అలంకరించారు. పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ లు జాతీయ జెండాను ఎగురవేశారు. ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో దేశభక్తి గీతాలు పోటీలు, సంస్కృతిక కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఆటపాటల్లో గెలుపొందిన గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.అన్ని సచివాలయాలలో కూడా జాతీయ పతాక ఆవిష్కరణ జరిగింది. ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ కార్యక్రమంలో భాగంగా పలువురు తమ వ్యాపార సంస్థలు, నివాస గృహాలపై జాతీయ పతాకాన్ని ఎగరవేసి తమ దేశభక్తిని చాటుకున్నారు.

మనుబోలులో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర -మనుబోలు : మండలంలో గురువారం ఘనంగా 78 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ సిహెచ్ సుబ్బయ్య జెండాను ఆవిష్కరించారు. ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ వజ్రమ్మ, జెండాను ఆవిష్కరించారు. పోలీస్ స్టేషన్లో ఎస్సై అజయ్ కుమార్, జెండాను ఆవిష్కరించారు. అదేవిధంగా కాగితాలపూరులో సర్పంచ్ ఏడుకొండలు జెండాను ఆవిష్కరించారు. చెర్లోపల్లిలో టిడిపి నాయకులు అశోక్, సుమన్ తేజ ఆధ్వర్యంలో పాఠశాలలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు.మనుబోలు ఉపసర్పంచ్ ఆవుల తులసి స్వతంత్ర దినోత్సవం వేడుకల్లో పాల్గొన్నారు. అదేవిధంగా మండలంలోని మడమనూరు, బద్దివోలు, వీరంపల్లి వెంకన్నపాలెం, కొమ్మలపూడి, ముద్దు మూడీ గ్రామాల్లోని ఆయా పాఠశాలల్లో ప్రభుత్వ కార్యాలయాల్లో వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి.

తిరంగా పండుగకు అలరించిన విద్యార్థుల నృత్యాలు

విశాలాంధ్ర-అనంతసాగరం: అనంత సాగరం మండల కేంద్రంలో గురువారం స్వాతంత్ర వేడుకలు పురస్కరించుకొని శాంతినికేతన్ స్కూల్ విద్యార్థులు పుర వీధుల్లో జాతీయ గీతాల నృత్యాలతో గ్రామ ప్రజలను అలరించారు. శాంతినికేతన్ స్కూల్ నుంచి ప్రారంభమైన నృత్యాలు బద్వేల్ రోడ్డు వరకు కొనసాగాయి. విద్యార్థులు వివిధ వేషాలతో ప్రజలను ఆకట్టుకుంటూ పుణ్యభూమి నాదేశం, జయహో భారత్, మేడిన్ ఇండియా పాటలకు విద్యార్థులు నృత్యాలు చేశారు. విద్యాబోధనలోనే కాకుండా దేశభక్తి పెంపొందించే సాంస్కృతిక కార్యకలాపాలలో విద్యార్థులను భాగస్వాములు చేయడం శాంతినికేతన్ స్కూల్ యాజమాన్యంపై మండల ప్రజలు ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో మండల ప్రజాపరిషత్ అధ్యక్షురాలు పేయ్యల సంపూర్ణమ్మ, గ్రామ సర్పంచ్ శోభ, మండల విద్యాధికారి కాటంరెడ్డి ప్రభాకర్ రెడ్డి, వైసీపీ నాయకులు బట్రెడ్డి జనార్ధన్ రెడ్డి, కరస్పాండెంట్ గోలి ప్రభాకర్, ప్రధానోపాధ్యాయురాలు భువనేశ్వరి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

సాగరం అధికారులకు విశిష్ట సేవా పురస్కారాలు

విశాలాంధ్ర-అనంతసాగరం : 78 వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా నెల్లూరు పోలీస్ పెరేడ్ మైదానంలో గురువారం జరిగిన స్వాతంత్ర దినోత్సవ కార్యక్రమంలో అనంతసాగరం మండల పలుశాఖల అధికారులు ఉత్తమ సేవా పురస్కారాలను అందుకున్నారు. సంఘం మండలం, అనంతసాగరం మండలం ఎంఈఓ 1 గా విధులు నిర్వహిస్తున్న ఎం.వి జానకిరామ్, స్థానిక మండల డిప్యూటీ తహసిల్దార్ యం.గిరీష్ కు మండల ఉత్తమ డిప్యూటీ తహసిల్దార్ అధికారిగా మంత్రి పొంగురు నారాయణ చేతుల మీదుగా విశిష్ట సేవా పురస్కారాలు అందుకున్నారు. ఈ సందర్భంగా అనంతసాగరం మండల తహసిల్దార్ వసంతరావు , స్థానిక ఎంఈఓ టు కాటంరెడ్డి ప్రభాకర్ రెడ్డి విశిష్ట పురస్కారాలు అందుకున్న వారిని హార్దిక శుభాకాంక్షలు తెలుపుతూ అభినందించారు.

బోగోలు మండలంలో రెపరెపలాడిన మువ్వన్నెల జెండా

విశాలాంధ్ర-బిట్రగుంట: బోగోలు మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, ప్రైవేటు సెక్టార్లలో 78వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం మువ్వన్నెల జెండా రెపరెపలాడింది మండల రెవెన్యూ కార్యాలయంలో తాసిల్దార్ మలిశెట్టి సురేష్, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో సుబ్బారావు ఆధ్వర్యంలో మండల పరిషత్ అధ్యక్షురాలు మేకల సుజాత జడ్పిటిసి కీర్తనతో కలిసి జండా ఎగురవేయగా, బిట్రగుంట పోలీస్ స్టేషన్లో ఎస్సై బోజ్యానాయక్ తన సిబ్బందితో కలిసి త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించాడు. జువ్వలదిన్నె సచివాలయంలో మండల విస్తరణాధికారి శ్రీదేవి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ మాలేపాటి నాగేశ్వరరావు, బిట్రగుంట రైల్వే క్రీడా మైదానంలో వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు స్పర్జన్ రాజు అసోసియేషన్ సభ్యులతో కలిసి జండా వందనం కావించారు. పై కార్యక్రమాలలో ఆయా శాఖల సిబ్బంది పాఠశాలల విద్యార్థులు

తదితరులు పాల్గొన్నారు.

వైసిపి నాయకుని కుమార్తె నలుగు వేడుకలలో నేదురుమల్లి

విశాలాంధ్ర -రాపూరు:రాపూరు మేజర్ పంచాయతీలోని సైదాదుపల్లి గ్రామ స్థానికులైన వైఎస్ఆర్సిపి నాయకుడు బత్తిన శ్రీనివాసులు రెడ్డి కుమార్తె ప్రియ నలుగు వేడుకలలో వారి నివాసం వద్ద ఏర్పాటు చేశిన వేడుకల కార్యక్రమంలో తిరుపతి జిల్లా వైఎస్ఆర్ సీపీ అధ్యక్షులు నేదురుమల్లి రాంకుమార్ రెడ్డి పాల్గొని వధువును ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో స్థానికులు మండల వైఎస్ఆర్ సిపి నాయకులు బత్తిన హరికృష్ణ, బొమ్మిరెడ్డి రమణారెడ్డి, బత్తిన సంజీవ్ రెడ్డి,రాపూరు మండల,స్థానిక నాయకులు పాల్గొన్నారు.

బహుమతులు, ప్రతిభా పురస్కారాలు అందుకున్న విద్యార్థులు

విశాలాంధ్ర-అనంత సాగరం: మండల కేంద్రంలో 78 వ స్వాతంత్ర వేడుకలు పురస్కరించుకొని విద్యార్థులకు ఆటలు పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు ఎం ఈఓ 2 కాటంరెడ్డి ప్రభాకర్ రెడ్డి బహుమతులు అందజేశారు. దివం గత కోలా ఓబయ్య, కోలా పెంచలయ్య జ్ఞాపకార్థంగా పదవతరగతి పరీక్షల్లో ప్రతిభ కనబరిచిన ముగ్గురు విద్యార్థులకు ప్రతిభా పురస్కా రాలు, నగదు బహుమతులను విశ్రాంత ప్రధానోపాధ్యాయులు పాపిశెట్టి నరసింహులు, ప్రధానోపాధ్యాయులు బట్రెడ్డి లక్ష్మీప్రసన్న అందజేశారు. అనంతరం విద్యార్థులకు స్వీట్లు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో అనంతసాగరం మండల పరిషత్ అధ్యక్షురాలు పేయ్యల సంపూర్ణమ్మ, గ్రామ సర్పంచ్ శోభ, ఎంపీటీసీ రాపూరు సుజాతమ్మ,ఉపాధ్యాయులు మెటుకూరు సుబ్బారెడ్డి, పోలంరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, కేత శ్రీనివాసులు రెడ్డి, తెలుగుదేశం నాయకులు రాపూరు నాగరాజా రెడ్డి పాల్గొన్నారు.

ముత్తుకూరులో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర-ముత్తుకూరు: 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు మండ లంలో పలుచోట్లప్రజా ప్రతినిధులు, అధికారులు గురువారం నిర్వహించారు. తహసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ బాలకృష్ణారెడ్డి, కృష్ణ పట్నం సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయంలో సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటరెడ్డి, ముత్తుకూరు పోలీస్ స్టేషన్లో ఎస్సై, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ గండవరపు సుగుణ, ముత్తుకూరు పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ బూదూరు లక్ష్మి, బ్రహ్మదేవంలో జరిగిన పతాకావిష్కరణ కార్య క్రమంలో సర్పంచ్ సుధాకర్, ముసునూరు వారి పాలెం పంచాయితీ, ఉన్నత పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో సర్పంచ్ మునుకూరు జనార్ధన్ రెడ్డి జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. పంటపాలెం పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ ఆలపాక సీనయ్య జాతీయ పతాక ఆవిష్కరించారు. కోళ్ల మిట్ట ప్రాథమిక పాఠశాలలో తహసిల్దార్ బాలకృష్ణారెడ్డి జాతీయ పతాకం ఆవిష్కరిం చారు.స్థానిక టిడిపి నాయకులు తిన్నెలపూడి సిద్దయ్య ప్రతి ఏడాది లాగే ఏడాది కూడా 5వ తరగతిలో మొదటి ,ద్వితీయ ర్యాంకులు పొందిన ఇద్దరు విద్యార్థులకు సైకిళ్ళు తన సొంత నిధులతో బహుకరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు పల్లం రెడ్డి రామ్మోహన్ రెడ్డి, నాయకులు పల్లం రెడ్డి శ్రీధర్ రెడ్డి, శ్యామ్ రెడ్డి, శేఖర్ రెడ్డి, సురేంద్ర రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యా యులు ఎన్. వి .కృష్ణయ్య, ఉపాధ్యాయురాలు భవాని, పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ సునీత, ఉపాధ్యక్షులు శ్యామల తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా 78వ స్వాతంత్ర దినోత్సవాలు

విశాలాంధ్ర-ఓలేటి వారి పాలెం :బడేవారిపాలెం గ్రామపంచాయతీ సర్పంచి దార్ల కోటేశ్వరమ్మ జాతీయ జెండా ఆవిష్కరించారు. గ్రామ సచివాలయం వద్ద పంచాయతీ కార్యదర్శి మాధవి అధ్యక్షతన78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీటీసీ మాజీ సభ్యులు పొడపాటి నరసింహం, మాజీ సర్పంచ్ ఇంటూరి రంగారావు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సర్వేయర్ చైతన్య, మహిళాపోలీస్, మృదుల, ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీమన్నారాయణ, గ్రామ నాయకులు టిడిపి గ్రామపార్టీ అధ్యక్షులు టి సింహాద్రి, ఇంటూరి శంకరయ్య, ఉన్నం కోటయ్య,రంగారావు, శ్రీనివాసులు, ఇంటూరి వీరాంజనేయులు, వెలుగు పద్మ, తాసిల్దార్ కార్యంలో తాసిల్దార్ హమీదు ఎంపీడీవో ఆఫీస్ లో ఎంపీపీ పొనుగో టి మౌనిక జెడ్పిటిసి ఇంటూరు భారతి అయ్యవారిపల్లిలో సర్పంచ్ డేగా. బుజ్జి చిన్నమ్మ పాలెంలో చిన్నబోయిన ఓబుల కొండయ్య చుండిలో సర్పంచ్ సతీష్ పోలి నేని పాలెంలో సర్పంచ్ అమరేశ్వరి మండలంలోని పాఠశాలలో ఎస్ఎంసి చైర్మన్లు ప్రధాన ఉపాధ్యాయులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ప్లేస్ మెంట్స్‌లో ప్రకాశం విజయ దుందుభి- రామయ్య

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ :కాంపస్ రిక్రూట్ మెంట్ ట్రైనింగ్ (సిఆర్‌టి) పై ప్రత్యేక దృష్టి సారించిన ఫలితంగా ఉద్యోగ నియామకాలు పెరిగిన విషయాన్ని విద్యార్థులు గమనించాలని ప్రకాశం ఇంజనీరింగ్ కాలేజీ కరస్పాండెంట్ కంచర్ల రామయ్య పేర్కొన్నారు. స్వాతంత్ర దినోత్సవం వేడుకల్లో భాగంగా జాతీయ పతాక ఆవిష్కరణ తర్వాత ఆయన విద్యార్థులనుద్దేశించి ప్రసంగించారు. నాలుగవ సంవత్సరం మెకానికల్ విద్యార్థి లిఖిత్ కుమార్ ఉత్తమ ప్రతిభతో నేటి స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో సీ.యం.చంద్రబాబు నాయుడు ముందు కాన్వాయ్‌ను నడిపించేందుకు ఎంపిక కావడం ప్రకాశం యన్.సి.సి గ్రూపుకు గర్వకారణమని రామయ్య హర్షం వ్యక్తం చేశారు. జాతీయస్థాయి కాంప్‌లలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఆరుగురు, వార్షిక శిక్షణలో ప్రతిభ కనబరిచిన జూనియర్ కాడేట్స్ కు 45 మంది బ్యాడ్జిలు, ప్రశంసా పత్రాలను ప్రిన్సిపాల్ డాక్టర్ రవికుమార్, కరస్పాండెంట్ కంచర్ల రామయ్య, టెక్నికల్ డైరెక్టర్ డాక్టర్ కే.విజయ్ శ్రీనివాస్‌లు అందజేశారు. జాతీయ పతాక ఆవిష్కరణకు ముందు యన్.సి.సి కాడెట్స్, ప్రకాశం యన్.సి.సి నిర్వహకుడు యస్.యన్. మీరావలి, నేతృత్వంలో కరస్పాండెంట్ కంచర్ల రామయ్య యన్.సి.సి కి కేటాయించిన గార్డెన్లో మొక్కలు నాటారు.

వైసిపి నేత కుమారుని నలుగు వేడుకల్లో నేదురుమల్లి

విశాలాంధ్ర-రాపూరు:మండలంలోని పోకూరిపల్లి గ్రామ పంచాయతీలో వైసీపీ నేత నల్లవడ్ల గోపాల్ రెడ్డి కుమారుడు రాజేష్ నలుగు వేడుకలు వారి నివాసం వద్ద ఏర్పాటు చెసిన వేడుకల్లో తిరుపతి జిల్లా వైఎస్ఆర్ సిపి అధ్యక్షులు నేదురు మల్లి రామ్ కుమార్ రెడ్డి పాల్గొని వరుడును ఆశీర్వదించారు. వారి వెంట రాపూరు మండలం నాయకులు. కోటీశ్వరరెడ్డి, దందొలు నారయణ రెడ్డి,బొమ్మిరెడ్డి రమణారెడ్డి,రమణారెడ్డి, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

జాతీయ జెండాను ఎగరవేసిన విద్యా కమిటీ చైర్మన్ పుట్టా మస్తాన్

విశాలాంధ్ర -మనుబోలు: నేటి బాలలే రేపటి పౌరులు.. నేటి విద్యార్థులే రేపటి భావి భారత పౌరులని విద్యా కమిటీ చైర్మన్ పుట్టా మస్తాన్ పేర్కొన్నారు. అంబేద్కర్ నగర్ ప్రాథమిక పాఠశాలలో పంద్రాగస్టు వేడుకల్లో భాగంగా జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో 2024 ఎన్నికల్లో టీడీపీ అధికారంలోకి వచ్చిందని రాబోయే రోజుల్లో రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని చెప్పారు. త్వరలో తల్లికి వందనం పథకం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అమలు చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మాజీ మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు చేరెడ్డి పట్టాభిరామిరెడ్డి. తిరుపతి పార్లమెంట్ కార్యదర్శి పచ్చిపాల రామిరెడ్డి. విద్యా కమిటీ వైస్ చైర్మన్ బండి గోపిక.ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, గార అనితమ్మ. కో ఆప్షన్ సభ్యులు పరిమళ ప్రభాకర్. రత్నం. వార్డు మెంబర్. సౌజన్య తదితరులు పాల్గొన్నారు.

ల్యాబ్ టెక్నీషియన్ నవాజ్ కు ఉత్తమ ప్రశంస పత్రం

43

విశాలాంధ్ర-ఉదయగిరి : స్థానిక సామాజిక ఆరోగ్య కేంద్రం ఐ సి టిసి ల్యాబ్ టెక్నీషియన్ షేక్ ఖాదర్ నవాజ్ కు 78వ స్వతంత్రం దినోత్సవం సందర్భంగా గురువారం నెల్లూరు జిల్లా వైద్య ఆరోగ్య అధికారి కె పెంచలయ్య చేతుల మీదుగా ప్రశంసా పత్రం నెల్లూరులో అందుకున్నారు సామాజిక ఆరోగ్య కేంద్రంలో ల్యాబ్ టెక్నీషియన్ గా అంకితభావంతో విధుల నిర్వహణకు గుర్తుగా ప్రభుత్వం ప్రశంసా పత్రం అందించిందని తోటి సిబ్బంది నవాజ్ కు ప్రశంసలు తెలిపారు.

గ్రామ పంచాయతీల్లో స్వాతం త్ర్య దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర-రాపూరు:రాపూరు మేజర్ పంచాయతీలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 78 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.రాపూరు మేజర్ పంచాయతీ, సచివాలయంలో పంచాయతీ కార్యదర్శి, ఇంచార్జ్‌పంచాయ తీవిస్తరణాధి కారిశ్రీనివాసులు, పంచాయతీ సర్పంచ్ భూపతి జయమ్మ జాతీయ త్రివర్ణ పతాకాన్ని ఆవిష్క రించి జెండా వందనం చెసారు.వీరి తో పాటు పంచాయతీ వార్డు సభ్యు లు 7 వ వార్డు సభ్యురాలు మరియు రాష్ట్ర ఎస్ సి,ఎస్ టి,బిసి, మైనారి టీ యునైట్ ఫోరం జిల్లా అధ్యక్షురా లు సయ్యద్ ఆరిఫా,గౌరమ్మ, తది తర సభ్యులు, సచివాలయం సిబ్బం ది జెండా వందనం లో పాల్గొన్నారు. రాపూరు లోని ప్రభుత్వబాలురఉన్న త పాఠశాలలో పాఠశాల విద్యాకమి టీ చెర్మన్ చింత గుంట సుప్రజ త్రివ ర్ణ పతాకాన్ని ఆవిష్కరించి జెండా వందనం చెసారు.వీరితో పాటు రా పూరు మండల తెలుగు దేశం పార్టీ ఎస్ సి సెల్ ఉపాధ్యక్షుడు చింత గుంట రాజా,పాఠశాల ప్రధానోపా ధ్యాయులు,సహ ఉపాద్యాయులు, పాఠశాల సిబ్బంది.విద్యార్థులు పా ల్గొన్నారు.మిఠాయిలుపంచిపెట్టారు.

వర్గ పోరాటాలతోనే సమసమాజం సాధ్యం

విశాలాంధ్ర - అనంతసాగరం : అనంతసాగరం సిపిఎం మండల కమిటి ఆధ్వర్యంలో గురువారం సంజీవనగర్ గ్రామంలో సిపిఎం పార్టీ రాజకీయ శిక్షణ తరగతులు జరిగినాయి.వర్తమాన రాజకీయాలు, వర్గం వర్గపోరాటలు అనే అంశం మీద జరిగినాయి. ఈ సందర్భంగా ఎల్ఐసి యూనియన్ రాష్ట్ర నాయకులు నగేష్ మాట్లాడుతూ అంతర్జాతీయంగా అనేక రాజకీయ మార్పులు చోటు చేసుకుంతున్నాయి. అనేక దేశాల్లో ప్రజలు ఎర్ర జెండా చేతపట్టి పోరటాలు చేసి అనేక దేశాల్లో వామ పక్షాలు అధికారంలోకి వస్తున్నాయి అన్నారు.దేశంలో మోడీ ప్రభుత్వం కార్పొరేట్ లకు అనుకూల విధానాలు అమలు చేస్తూ సామాన్య ప్రజలపై భారాలు మోపుతుందన్నారు. రాష్ట్రము లో వైసిపి,టీడీపి ఇద్దరు ఒకరినొకరు విమర్శిస్తూ కేంద్రంలో బిజెపి కి అనుకూలంగా వారి విధానాలకు మద్దతు ఇస్తున్నారు. ఈ బూర్జువా వర్గం యొక్క రాజకీయాలను అర్థం చేసుకొని పేదల పక్షాన నిలబడే సిపిఎం పార్టీ నీ బలోపితం చేయాలన్నారు. ఈ దోపిడీ సమాజం నశిచాలంటే వర్గ పోరాటమే మార్గం అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటి సభ్యులు గంట లక్ష్మీపతి, మంగల పుల్లయ్య,సిపిఎం పార్టీ అనంతసాగరం మండల కార్యదర్శి అన్వర్ బాషా,మండల కమిటి సభ్యులు డాక్టర్ సుబ్బరాయుడు,వేము పెంచలయ్య,ఉప్పలపాడు మస్తాన్, గాడి సుధాకర్,సత్తార్,షబ్బీర్,వెంకటేష్ మరియు మండలం లోని గ్రామాల పార్టీ సభ్యులు,సానుభూతిపరులు తదితరులు పాల్గొన్నారు.

మహానుభావుల త్యాగఫలమే స్వాతంత్రం..మేయర్ పొట్లూరి స్రవంతి

విశాలాంధ్ర- నెల్లూరు కార్పొరేషన్ : ఎందరో మహానుభావులు త్యాగాల ఫలాన్ని స్వాతంత్రం రూపంలో నేడు మనం అనుభవిస్తున్నామని, వారి ఆశయాలను ముందుకు తీసుకెళ్లేం దుకు ప్రతిఒక్కరూ బాధ్యత వహిం చాలని నగర పాలక సంస్థ మేయర్ పొట్లూరి స్రవంతి పేర్కొన్నారు. 78 వ స్వతంత్ర దినోత్సవాన్ని నగర పాలక సంస్థ కార్యాలయంలో గురువారం నిర్వహించారు. ముందుగా కమిషనర్ సూర్య తేజతో కలిసి జాతిపిత మహాత్మాగాంధీ చిత్రపటానికి మేయర్ నివాళులు అర్పించారు. కమిషనర్ సూర్య తేజ మాట్లాడుతూ స్వతంత్ర సంగ్రామంలో పాల్గొన్న మహనీయుల జీవితాలను యువత ఆదర్శంగా తీసుకుని, భారతావని అభివృద్ధికి తోడ్పడాలని ఆకాంక్షిం చారు. వేడుకలలో భాగంగా మున్సిపల్ పాఠశాలల ఎన్.సి.సి విద్యార్థులు ప్రదర్శించిన కవాతు, డ్రిల్, బ్యాండ్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ సందర్భంగా నగర పాలక సంస్థలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన వివిధ విభా గాల అధికారులు, సిబ్బందికి ప్రశంసా పత్రాలను మేయర్, కమిషనర్ అందజేశారు. ఈ కార్యక్రమంలో అన్ని విభాగాల అధికారులు, సిబ్బంది, మున్సిపల్ పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వైభవంగా ఏకాదశి పూజలు

విశాలాంధ్ర -మనుబోలు: మనుబోలు గ్రామంలో వెలసి ఉన్న విష్ణు దేవాలయంలో ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని గురువారం ప్రత్యేక పూజలు అన్నదానం ఘనంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు హనుమాన్ చారులు శ్రీదేవి భూదేవి సమేత చెన్నకేశవ స్వామికి వేకోశమున సుప్రభాత సేవ నిర్వహించిన అనంతరం పంచామృత అభిషేకాలను వేదమంత్రాలతో, సాంప్రదాయపద్ధంగా నిర్వహించారు. అనంతరం స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించారు. భక్తులు అధిక సంఖ్యలో స్వామివారిని దర్శించుకుని టెంకాయలు కొట్టి తమ మొక్కలను తీర్చుకున్నారు మధ్యాహ్నం భారీ స్థాయిలో అన్నదాన ప్రసాదములను ఉభయ దాతలు పొట్టి హనుమంతరావు-సూర్య కుమారి దంపతులు నిర్వహించారు. ఈ కార్యక్రమం పెనుగొండ సుధాకర్ ,శివమ్మ, నిర్మలమ్మ,ప్రభాకర్, పొట్టి సుబ్బారావు, చల్లా శ్రీధర్, దనుజయ రెడ్డి ,తదితరులు వ్యవహరించారు.

ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, ఎమ్మెల్యే చిత్రపటాల అందజేత

విశాలాంధ్ర-లింగసముద్రం:మండల పరిధిలోని చిన్న పవని గ్రామ సచివాలయంలో ఉద్యోగులకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కందు కూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు చిత్రపటాలను గ్రామ టిడిపి నాయకులు సోంపల్లి మనోహర్ గురువారం అందజేశారు.

విద్యార్థులకు బహుమతులు అందజేత

విశాలాంధ్ర-లింగసముద్రం : మండల పరిధిలోని ముత్యాల పాడు గ్రామంలోనిప్రాథమిక పాఠశాలలో స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా విద్యార్థులకు దాతలు 3500 విలువ కలిగిన బహుమతులను అందజేశారు పాఠశాల ప్రధానోపాధ్యా యురాలు విజయలక్ష్మి ఆధ్వర్యంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు జరిగాయి ఈ సందర్భంగా గ్రామానికి చెందిన నేలపాటి అంకయ్య జ్ఞాపకార్థం ఆయన భార్య లక్ష్మమ్మ కుమారుడు వెంకటేశ్వర్లు కుమార్తెలు అరుణ శారద సుజాతలో పాఠశాలలోని విద్యార్థులకు 3,500 విలువ కలిగిన బహుమతులను అందజేశారు.

ప్రభుత్వాసుపత్రికి వీల్ చైర్లు అందించిన పొడపాటి మహేష్

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : కందుకూరు ప్రభుత్వ ఆసుపత్రి కి వచ్చే రోగుల అవసరాల నిమి త్తం కందుకూరు నియోజక వర్గ తెలుగు యువత అధ్యక్షుడు పొడ పాటి మహేష్ ఎమ్మెల్యే ఇంటూ రి నాగేశ్వరావు చేతుల మీదుగా నాలుగు వీల్ చైర్లు ను ప్రభుత్వాసుపత్రి మెడికల్ సూపర్డెంట్ ఇంద్రాణికి అందించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగేశ్వరావు మెడికల్ సూపర్నెంట్ ఇంద్రాణి పోడపాటీ మహేష్ కి శాలువాతో సన్మానించి ధన్యవాదాలు తెలియజేశారు.

రెప రెపలాడిన మువ్వన్నెల జెండా

విశాలాంధ్ర-రాపూరు:రాపూరు లోని ప్రభుత్వ కార్యాలయాలలో స్వాతం త్ర్య దినోత్సవం సందర్భంగా జాతీయ త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశి జెండా వందనం చేసారు. తాహసిల్ధార్ కార్యాలయంలో తాహసిల్ధార్ శ్యా మ్ సుందరాజు జెండా ఆవిష్కరణ చెసి జెండా వందనం చెసారు.వీరితో పాటు డిప్యూటీ తాహసిల్ధార్లు సుని ల్, సురేఖ,ఆర్ ఐ సతీష్,ప్రజానాయ కులు దందొలు వేంకటేశ్వర రెడ్డి, నల్లవడ్ల వేంకట రమణారెడ్డి, పచ్చిగళ్ళ రత్నం,ఎంఈఓ లు శ్రీని వాసులు, జిలానీ బాషా,రేవేన్యూ కార్యద ర్శులు సిబ్బంది, విద్యా ర్థులు పాల్గొన్నారు. రాపూరు మండల పరిషత్ కార్యాల యంలో మండల ప్రజా పరి షత్ చెర్మన్ కుమ్మరి గుంట ప్రసన్న జెండా ఆవిష్కరణ చెసి జెండా వందనం చేసారు.మండల ప్రజానాయ కులు మండల టిడిపి అధ్యక్షులు దందొలు వేంకటేశ్వర రెడ్డి, నల్లవడ్ల వేంటరమణా రెడ్డి,టిడిపి రాష్ట్ర ఎస్ సి సెల్ కార్యనిర్వహక కార్యదర్శి పచ్చి గళ్ళ రత్నయ్య,ఎంఈఓ లు శ్రీనివాసులు,జిలాని బాషా,సయ్యద్ ఆరిఫ్,మండల పరిషత్ సీనియర్ అసిస్టెంట్ చంద్రా,మండల కార్యాలయం సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు. ఎస్ఐ మా ల్యాద్రి త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. గ్రం దాలయంలో గ్రంధాలయ అధికారిని జె.ధనమ్మ టిడిపి రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యనిర్వహక కార్యదర్శి పచ్చి గళ్ళ రత్నం జాతీయ త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో గ్రంధాల య సహాయకులు వేంకటేశ్వర్లు పాఠ కులు,జెండా వందనం చెసారు. వెలుగు డిఆర్ డియే పోదుపు ప్రాజెక్టు అధికారిణి మాదవి ,సిబ్బందితో త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు.

విశాలాంధ్ర
అక్షరాక్షరం అభ్యుదయం
విలేకరులు కావలెను
విశాలాంధ్ర తెలుగు జాతీయ దినపత్రికలో నెల్లూరు జిల్లాల్లో
దిగువ తెలిపిన మండలాల్లో పనిచేయుటకు స్థానికంగా ఉన్న అభ్యర్థులు కావలెను.
ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులై, తెలుగుభాషపై పరిజ్ఞానం ఉండాలి.
పనిచేయవలసిన మండలాలు :
నెల్లూరు రూరల్, కావలి రూరల్, ఆత్మకూరు, ఎ.ఎస్.పేట, కలువాయి,
సైదాపురం, పొదలకూరు, టి.పి.గూడూరు, వెంకటాచలం, ఇందుకూరుపేట,
చేజర్ల, కోవూరు, బుచ్చిరెడ్డిపాలెం, సంగం, అల్లూరు, దుత్తలూరు.
వింజమూరు, కొడవలూరు, దగదర్తి
గమనిక: ఆయా మండలాల్లో స్థానికులై ఉండాలి
సంప్రదించవలసిన నెంబరు: 8074872332